## క్లుప్తంగా

### లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ



మాక్లూర్: మండలంలో గురువారం పలువురు లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల పశువైద్యాధికారులు కిరణ్ దేశ్‌పాండే, ఉమా సహేర్‌లు గొర్రెలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు ఎనుగంటి శంకర్‌గౌడ్, అశోక్‌రావు, కార్పొరేటర్ రాయ్‌సింగ్, ఎంపీటీసీ గోపూరు ఒడ్డెన్న, ఉపసర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులకు దుస్తులు..



వర్ని: మోస్రా మండలంలోని చింతకుంట వృద్ధాశ్రమంలో గురువారం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పిట్ల శ్రీరాములు తన జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. అలాగే వృద్ధులకు రాఖీ కట్టి, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు హనుమంతరెడ్డి, వంగ సాయగౌడ్, అశోక్‌రెడ్డి, మేకల దేవేందర్, నాగుల స్వామి పాల్గొన్నారు.

### విద్యార్థులకు బుక్స్..

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లోని నచికేత ఆశ్రమంలో గురువారం విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పులిహోరా, స్వీట్లు పంచిపెట్టారు. క్లబ్ అధ్యక్షుడు గోపి కృష్ణ, సభ్యులు తులసి, లక్ష్మీనారయణ, చరణ్‌రెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### నియామకం



భీమ్‌గల్: పట్టణ యూత్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ అహ్మద్, ఉపాధ్యక్షుడిగా షేక్ జుబేర్ గురువారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి మండల నాయకులు నియామకపత్రాలు అందజేశారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర బాబు, అక్షయ్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రహ్మాన్, షేక్ లతీఫ్, సుఫీయాన్ లు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి మారథాన్‌కు ఎంపిక



వేల్పూర్: మండల కేంద్రానికి చెందిన గుగ్గిలం అశోక్ జాతీయ స్థాయి మారథాన్ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో గురువారం చేయూత ఫౌండేషన్ సభ్యులు వేల్పూర్‌లో ఆయనను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### కరాటేలో విద్యార్థి ప్రతిభ



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని జోర్‌పూర్ గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని అనన్య కరాటేలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్టు సాధించింది. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ వెంకటేష్ గురువారం మాట్లాడుతూ.., ఆత్మరక్షణ, భద్రత కోసం కరాటే నేర్చుకోవడం ఉత్తమమన్నారు. కార్యక్రమంలో గాండ్ల లింగం, శెట్టిరాజు పాల్గొన్నారు.

### ఘనంగా దినేష్ కులాచారి జన్మదిన వేడుకలు



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలంలోని మానవతా సదన్‌లో గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి దినేష్ కులాచారి తన జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన సదన్ పిల్లల మధ్య కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు



ఆర్మూర్‌లో అన్నకు రాఖీ కడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత



నవీపేటలో రాఖీ వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్తులు



ఆర్మూర్‌లోని బాలికల వసతి గృహంలో రాఖీ కట్టించుకుంటున్న విద్యార్థి సంఘం నాయకులు



ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి రాఖీ కడుతున్న ఆయన సోదరి కరుణ



బోధన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..



ఎడపల్లి మండలంలో..

ఆర్మూర్/ఆర్మూర్‌టౌన్/నవీపేట/బోధన్‌టౌన్/బాల్కొండ: సోదరసోదరీమణుల అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీపౌర్ణమి వేడుకలను ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. అనంతరం సోదరులు తమకు తోచిన కట్నకానుకలను అందజేశారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఆయన సోదరి కరుణ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ తన అన్నకు రాఖీ కట్టారు. బోధన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్‌కు మహిళా ప్రజా ప్రతినిధులు రాఖీలు కట్టి స్వీట్ తినిపించారు. ఆర్మూర్‌లోని బాలికల వసతి గృహంలో తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు మండలాల్లో పద్మశాలీలు, బ్రాహ్మణులు జంధ్యాల పూజలు నిర్వహించి, జంధ్యం ధరించారు.



ఆర్మూర్‌లో బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవీత కార్యక్రమం నిర్వహిస్తున్న బ్రాహ్మణులు



బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్‌లో పద్మశాలీలు..



ముప్కాల్‌లో ఆటో డ్రైవర్లకు రాఖీ కడుతున్న బీజేపీ మహిళా మోర్చా ప్రతినిధులు..



బోధన్‌లో సోదరుడికి హారతి ఇస్తున్న సోదరీమణులు..



ముప్కాల్ మండల కేంద్రంలో..



బోధన్ పట్టణంలో..

## అర్హులను ఓటరుగా నమోదు చేయాలి

దొంకేశ్వర్(ఆర్మూర్): 18ఏళ్లు నిండిన అర్హులైన వారిని గుర్తించి, ఓటరుగా నమోదు చేయాలని తహసీల్దార్ రవీందర్ నాయక్ బీఎల్వోలకు సూచించారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కొత్త ఓటర్ల నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. బీఎల్వోలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఇంటింటికీ తిరిగి అర్హులైన వారిని గుర్తించి టెన్త్, ఆధార్ జిరాక్స్ కాపీలను తీసుకుని ఫారం-6లో ఓటరుగా నమోదు చేయాలన్నారు. తప్పుల్లేని ఓటరు జాబితాను తయారు చేయాలని సూచించారు. సర్వే ఆధారంగా ఇప్పటి వరకు 105 మందిని కొత్త ఓటర్లుగా గుర్తించామన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, బీఎల్వోలు ఉన్నారు.



బీఎల్వోలతో మాట్లాడుతున్న అధికారులు

**మారిన పోలింగ్ కేంద్రాల నంబర్లు**

ఆర్మూర్ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. ఈసందర్భంగా డొంకేశ్వర్ మండలంలోని పోలింగ్ కేంద్రాల నంబర్లు మారాయి. మండలంలో మొత్తం 13 గ్రామాలు కలిపి 19 పోలింగ్ కేంద్రాలున్నాయి. మొన్నటి వరకు పోలింగ్ కేంద్రాలకు 111 నుంచి 129 వరకు నంబర్లు ఉండేవి. ప్రస్తుతం వాటి నంబర్లు 114 నుంచి 132 వరకు మారాయి.

| పోలింగ్ కేంద్రం | నంబరు | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | గంగాసముందర్ | 118 | జీజీ నడ్కుడ | 123 | దొంకేశ్వర్ | 128 |
| దత్తాపూర్ | 114 | నూత్‌పల్లి | 119 | జీజీ నడ్కుడ | 124 | దొంకేశ్వర్ | 129 |
| తొండాకూర్ | 115 | నూత్‌పల్లి | 120 | సిర్పూర్ | 125 | నికాల్‌పూర్ | 130 |
| మారంపల్లి | 116 | నూత్‌పల్లి | 121 | అన్నారం | 126 | నికాల్‌పూర్ | 131 |
| మారంపల్లి | 117 | గాదేపల్లి | 122 | దొంకేశ్వర్ | 127 | కోమట్‌పల్లి | 132 |

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బోధన్‌లో లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షకీల్

బోధన్‌టౌన్(బోధన్): రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. బోధన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు రెండో విడత కింద గొర్రెలను పంపిణీ చేశారు. అలాగే 300మంది లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంతరించుకుపోతున్న కుల వృత్తులకు జీవం పోయడానికి బీసీల్లో కులవృత్తులు చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అమలు కాని హామీలను ఇస్తున్నారన్నారు. బీసీబంధు కింద అందించే రూ.లక్ష రుణం నిరంతర ప్రక్రియ అని, రాని వారు అధైర్య పడవద్దని, త్వరలోనే మైనార్టీ బంధు, దళిత బంధు రెండో విడత, డబుల్ బెడ్‌రూం ఇళ్ల బిల్లులు అందిస్తామన్నారు. నాపై కోపం ఉంటే నాకు ఓటు వేయవద్దని, భవిష్యత్ తరాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పాలించే కేసీఆర్‌కు ఓటు వేయాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ రజితా యాదవ్, ఎంపీపీ బుద్దె సావిత్రి, జెడ్పీటీసీ గిర్దావర్ లక్ష్మి, ఎడపల్లి ఎంపీపీ శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగారాం, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, పట్టణ అధ్యక్షుడు రవిందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం

■ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభం



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో గురువారం శ్రావణ పూర్ణిమను పురస్కరించుకుని వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ప్రారంభించారు. ఇటీవల వీడీసీ ఆధ్వర్యంలో ఆలయాన్ని పునర్నిర్మించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయాన్ని ప్రారంభించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

■ కేదారీశ్వర ఆశ్రమంలో గణపతి హోమం



నందిపేట్(ఆర్మూర్): మండలకేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో గురువారం ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో గణపతి హోమం, యజ్ఞోపవీతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు మంగిరాములు మహారాజ్ బొట్టుపెట్టి తీర్థప్రసాదాలు అందించారు.

**సీహెచ్ కొండూర్‌లో జాతర..**

మండలంలోని సీహెచ్ కొండూర్ గ్రామంలో చౌడేశ్వరీ ఆలయం వద్ద జాతర జరిగింది. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

■ నవగ్రహ మండప జీర్ణోద్ధరణకు భూమిపూజ




బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని మారుతి మందిరంలో గురువారం నవగ్రహ మండప జీర్ణోద్ధరణకు భూమిపూజ చేశారు. దాత కర్రె శ్రీనివాస్ సౌజన్యంతో కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ తెలిపారు. ఆలయ ఈవో రవీందర్‌గుప్తా, జూనియర్ అసిస్టెంట్ రాములు, నాగన్‌పల్లి మధు, కడిగె శివ, పురాణె దిలీప్‌లు ఉన్నారు.

### గ్యాస్ ధరలు తగ్గించడం బూటకం

నిజామాబాద్‌అర్బన్: పీఎం మోదీ గ్యాస్ ధరలు తగ్గించడం బూటకమని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని తన నివాసంలో గురువారం ఆమె ప్రధాని బొమ్మకు గ్యాస్‌సిలిండర్‌తో పువ్వులు పెట్టి, రాఖీ కట్టి నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, పీఎం మోదీ బూటకపు హామీలు ఇస్తున్నారని అన్నారు. మోదీ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు సునీత, అనిత, సుజాత, జానీబాయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పేదలను బెదిరించడం సరికాదు

రుద్రూర్: కోటగిరిలోని బీసీ కాలనీలో నివాసముంటున్న పేదల ఇళ్లపై ఒక రియాల్టర్ స్థలం తనదేనంటూ బెదిరింపులకు దిగడం సరికాదని సీపీఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. ఈమేరకు గురువారం ఆయన పార్టీ నాయకుడు బొర్ర సత్యనారాయణతో కలిసి కాలనీని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 40ఏళ్లుగా నివాసముంటున్న నిరుపేదలు గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను చెల్లిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఇల్లు నిర్మించుకోవడానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చిందన్నారు. కానీ ఇటీవల రియాల్టర్ వచ్చి పేదలను బెదిరించడంతో ఆందోళన చెందుతున్నారని ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.



కోటగిరి బీసీ కాలనీ వాసులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

## అధికారుల గైర్హాజరుపై సభ్యుల ఆగ్రహం



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ఉపాధ్యక్షుడు దశ గౌడ్

వర్ని: మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడంపై చందూరు మండల సభలో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చందూరులో గురువారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లావణ్య రామ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి గ్రామస్థాయి అధికారులు తప్ప మండల స్థాయి అధికారులు, సర్పంచులు హాజరుకాలేదు. అధికారులు రాకపోతే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని మండల ఉపాధ్యక్షుడు దశ గౌడ్ ప్రశ్నించారు. అలాగే పలువురు సభ్యులు ఆయా గ్రామాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో లీలావతి, ఎంపీటీసీ శ్యామ్‌రావు పాల్గొన్నారు.

### చురుగ్గా సాగుతున్న మరమ్మతు పనులు



జాన్కంపేట్ చెరువు కట్ట వద్ద మరమ్మతు పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

వేల్పూర్: మండలంలో ఇటీవల భారీ వర్షాలకు తెగిన చెరువు కట్టల మరమ్మతు పనులు చురుకుగా సాగుతున్నాయి. జాన్కంపేట్ మల్లడి చెరువు, పచ్చలనడ్కుడ ఊరచెరువు, వేల్పూర్‌లో మర్సుకుంట, కాడి చెరువు, పడగల్ నవాబు చెరువు కట్టలు భారీ వర్షాలకు తెగిపోయాయి. దీంతో వరద ఉధృతికి వందల ఎకరాల పంటలు కొట్టుకుపోయాయి. చెరువు కట్టలకు మరమ్మతులు చేస్తే వానాకాలం పంటలతో పాటు, వచ్చే యాసంగి పంటలకు భూగర్భజలాలు అందుబాటులో ఉంటాయని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖతో చెరువు కట్టల మరమ్మతులకు ఆదేశించారు. దీంతో పచ్చలనడ్కుడ ఊరచెరువు, వేల్పూర్ మర్సుకుంట కట్టలు తెగిన చోట మట్టిపోసి కట్టలను ఎప్పటిలాగే నిర్మించారు. జాన్కంపేట్ మల్లడి చెరువు తెగిన చోట పక్కనే అలుగు ఉండడంతో దానికి అనుసంధానం చేస్తూ సిమెంటు కట్టడం నిర్మిస్తున్నారు. కట్టలు తెగిన చెరువులకు మరమ్మతులు జరుగుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం




ఆర్మూర్‌టౌన్: పట్టణంలో గురువారం బీజేపీ నాయకులు పీఎం నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి టపాసులు కాల్చారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై రూ. 200, ఉజ్వల యోజన పథకం కింద సిలిండర్ పొందిన వారికి రూ. 400 తగ్గించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు పైడి రాకేష్ రెడ్డి, జీవీ నరసింహారెడ్డి, జెస్సు అనిల్, ద్యాగ ఉదయ్, నూతుల శ్రీనివాస్ రెడ్డి, యామాద్రి భాస్కర్, పాలెపురాజు తదితరులు పాల్గొన్నారు.

మోస్రా మండలంలో..



వర్ని: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించడంతో గురువారం మోస్రాలో బీజేపీ నాయకులు పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు భూపాల్‌రెడ్డి, స్వామి, కొమిరె సాయిలు, మోస్రా ఉపసర్పంచ్ సుదర్శన్, సుధాకర్‌గౌడ్, యోగి శ్రీనివాస్, శ్రీహరి, వినోద్ పాల్గొన్నారు.

### సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 - ఖుషి (తెలుగు) - 12.40; బెదురులంక-2012(తెలుగు) - 7.00, 10.10
- స్క్రీన్-2 - ఖుషి (తెలుగు) - 11.45, 3.10, 6.35, 1.00
- స్క్రీన్-3 - ఖుషి (తెలుగు) - 11.35, 2.40, 6.05, 9.30
- స్క్రీన్-4 - జైలర్ (తెలుగు) - 11.30, 2.55, 6.20, 9.45